నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

మొక్కలు నాటి సంరక్షించాలి : సదాశివయ్య



జడ్చర్ల : ప్రపంచ పర్యావరణ దినాన్ని పురస్కరించుకుని డా .బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో అభివృద్ధి చేస్తున్న తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో గార్డెన్ సమన్వయకర్త డా. సదాశివయ్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినం భూమి పునరుద్ధరణ, ఏడారీకరణను నిరో ధించడం, కరువును తట్టుకునే శక్తి అనే ముఖ్య అంశం ఇచ్చారు. భూమిని పునరుద్ధరణ చేయాలంటే రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి సహజ వ్యవసాయం చేయాలని, ఏడారీకరణ నిరోధించాలంటే మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టాలన్నారు. మొక్కలు పెంచడం వల్ల మాత్రమే భూమిని వాతావరణ మార్పుల నుంచి రక్షించుకోగలం అన్నారు. అందుకోసం పెద్ద ఎత్తున ప్రజలంతా వీలైనన్ని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. భవిష్యత్ తరాలకు మంచి ప్రకృతిని అందించడమే ధ్యేయంగా పెట్టుకోవలన్నారు. ఈ సందర్భంగా గార్డెన్ లో మొక్కలు నాటి నీళ్ల పోశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ రాహుల్ కూడా పాలుపంచుకున్నారు.

ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

హన్వాడ : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ కార్మికులు కలిసి ప్రపంచ ఆహార దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూ నియన్ రాష్ట్ర కార్యదర్శి నాగన్న మాజీ సర్పంచులు బాలకృష్ణయ్య ఆశన్న హాజరై మాట్లాడారు. పర్యావరణానికి ప్రమాదం కల్పించే భూతాన్ని తక్షణమే నిరోధించాలని అన్నారు. రసాయన పరిశ్రమలను కార్బన్డయాక్సైడ్ మీ తిన్ లాంటి విషయ వాయువులను విడుదల చేసే పరిశ్రమలను వాహనాలను నియంత్రించాలని, ప్రత్యాన్మాయలను ప్రవేశపెట్టాలని అన్నారు. వ్యవసాయ రంగంలో జీవ ఎరువులను వాడే విధంగా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్స హించాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల వాటిని ఆహా రంగా తీసుకోవడం వల్ల ఎలాంటి రోగాలు దరిచేరవని అన్నారు. కార్పొరేట్ కంపెనీలు విష వాయువుల కర్మాగారాలను నెలకొల్పడంవల్ల పర్యావరణం దెబ్బతిని ప్రజ లకు వారి ఆరోగ్యం పై ప్రభావం చూపుతుందని అన్నారు అలాంటి వాటిని వెంటనే నిషేధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు ధర్పల్లి బాలకృష్ణయ్య వై వెంక టయ్య అంజనేయులు వెంకటయ్య దశరథ శివ రంగయ్య కేశవులు పుల్లయ్య బాలమ్మ బుచ్చమ్మ పాల్గొన్నారు.

కమ్ముకున్న .. కారుమబ్బులు

- మూడో స్థానానికి పరిమితమైన బీఆర్ఎస్
- కారు ఓట్లన్నీ కమలానికి బదిలీ
- ఓటర్లను ప్రభావితం చేయయని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు
- మహబూబ్‌నగర్లో గెలిచిన బీజేపీ, నాగర్ కర్నూల్‌లో బొక్కబోర్లా
- కేంద్రంలోనూ ఓటర్లు మార్పును కోరుకున్నారు
- ఎంపీ అభ్యర్థి మల్లు రవి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణలో త్యాగాల టిఆర్ఎస్ 10 ఏళ్లుగా స్వరాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసింది. మూడోసారి రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని ప్రగల్భాలు పలికారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ కేంద్రాలలో మంచిపట్టున్న బీఆర్ ఎస్ పార్లమెంట్ ఎన్నికల్లో బోల్తా పడింది. బీజేపీ దూకుడుకు కళ్లెం వేయలేకపోయింది. బీఆర్ ఎస్ కు ఓటు బ్యాంకు బలంగా ఉన్నప్పటికీ వారిని ప్రభావితం చేయడంలో బీఆర్ఎస్ మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తిగా విఫలమయ్యారు. గ్రామాలలో ప్రజా పునాది లేని బీజేపీని గెలిపించడానికి మహబూబ్‌నగర్లో పరోక్షంగా దోహదం చేశారన్న విమర్శలు ఉన్నాయి. అందుకే మహబూబ్‌నగర్ , నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో బీ ఆర్ ఎస్ మూడో స్థానానికి పడిపోవడం ఆందోళన కలిగించే విషయం. 2018లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహ బూబ్ నగర్ నుంచి ఏడు మంది ఎంఎల్ఏ లు గెలిచారు. ఒక పార్లమెంటు సభ్యుడు గెలుపొందారు. జడ్పిటిసిలు ఎంపీటీసీలు అత్యధిక స్థానాలలో బీ ఆర్ ఎస్ గెలిచింది. జడ్పీ చైర్మన్గా స్వర్ణ సుధాకర్ రెడ్డి విజయం సాధించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి ఇన్చార్జిగా మహబూబ్‌నగర్‌లో అనేక సేవలు అందించారు. రైతుబంధు , పింఛన్లు , ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా మని ప్రచారం చేసుకున్నారు. గ్రామీణ ప్రాంతాలలో బీఆర్ఎస్ కు బలమైన ఓటు బ్యాంకు ఉంది. అయినా ఎంఎల్ఏ ఎన్నికల్లో ఏడు శాసనసభ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. పార్లమెంటు ఎన్నికలలోనూ కనీసం పోటీ ఇవ్వలేక పోవడం దారుణం. 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి 411402 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సమీప బీజేపీ అభ్యర్థి డీకే అరుణకు 333473 ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి కి 193631 ఓట్లు పోలయ్యాయి. 2024 జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో డీకే అరుణకు 510747 ఓట్లు పోలయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి కి 506247 ఓట్లు పోలయి రెండవ స్థానానికి పరిమితమయ్యారు. బీ ఆర్ ఎస్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డికి కేవలం 154792 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో నాలుగు లక్షల పైగా ఓట్లు సాధించిన బీఆర్ఎస్ ప్రస్తుతం మూడో స్థానానికి పరిమితమైంది. ఎలక్షన్ సమయానికి బీఆర్ఎస్ ఓటర్లంతా బీజేపీవైపు మొగ్గ చూపారు. బీ ఆర్ ఎస్ మాజీ మంత్రులు ఎమ్మెల్యేలే బీజేపీకి ఓటు వేయాలని చెప్పినట్లు తెలుస్తోంది. మహబూబ్‌నగర్లో బీజేపీ గెలవడానికి బీఆర్ఎస్ శ్రేణులే సహకరించారనే విమర్శలు లేకపోలేదు. మొదటి స్థానంలో ఉండాల్సిన బీఆర్ఎస్ మూడో స్థానానికి పడిపోవడం పట్ల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూలులో కాంగ్రెస్ గెలిచిన రెండో స్థానంలో బీజేపీ ఉంది. బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. 2019లోనూ బీఆర్ఎస్ ఏడు స్థానాలను కైవసం చేసుకుంది. ఒక ఎంపీ స్థానంతో పాటు సర్పంచులు, జెడ్పీటీసీలు , ఎంపీటీసీలు బీఆర్ఎస్ వారే గెలిచారు. ప్రజా పునాధి బలంగా ఉన్నప్పటికీ 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. అత్యంత ప్రజా పునాధి కలిగిన బీ ఆర్ ఎస్ మూడవ స్థానానికి పరిమితం కావడం విస్మయం కలిగించింది. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవికి 465072 ఓట్లు పోలయ్యాయి. బీజేపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు 370658 ఓట్లు బీఆర్ఎస్ నుంచి బరిలో నిలిచిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు 321343 ఓట్లు వచ్చాయి. ఐపీఎస్‌గా ఉండి గురుకులాలలో సేవలు అందించి ఉత్తమ విద్యార్థులుగా తీర్చి దిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుస్తాడు అన్న నమ్మకం ఉండేది. అయితే చివరి దశలో బీఆర్ఎస్ ఓట్లన్నీ బీజేపీకి వెళ్లడంతో బీఆర్ఎస్ మూడో స్థానానికి పరిమితమైంది. బీఆర్ఎస్ ఓట్లను తమ అభ్యర్థికి మళ్లించడంలో మంత్రులు, ఎమ్మెల్యేలు , నాయకులు, పూర్తిగా విఫలమయ్యారన్న విమర్శలు లేకపోలేదు.

బీజేపీ విధానాలపై వెలువడిన ప్రజా తీర్పు

- హామీలు మరిచి గీసిన విభజన రేఖలు
- సెంటిమెంటును చూపి యుద్ధాల భయం ఉసిగొల్పి
- మోడీని దేశ ప్రజలు తిరస్కరించారు
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టీ. సాగర్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల్లో దేశ ప్రజలు మోడీ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సెంటిమెంట్‌ను రెచ్చగొట్టి పక్క దేశాల నుంచి ప్రమాదం ఉందనే భూచి చూపి ఎన్నికల్లో గెలవాలనుకున్న భారత దేశ ప్రధాని మోడీ అభ్యర్థిత్వాన్ని ప్రజలు తిరస్కరించారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు. బుధవారం నాగర్కర్నూల్ జిల్లా సింగోటం గ్రామంలో ఏర్పాటు చేసిన సీపీఐ(ఎం) పార్టీ కార్యక్రమం విశిష్టత అనే అంశంపై ఆయన కార్యకర్తలకు బోధించారు. సార్ సౌభార్ అంటూ మరోసారి గెలిపించాలని అడుగుతున్న మోడీ ధరలను తగ్గించడం ఉద్యోగాలను కల్పించడం వంటి విషయాల్లో ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. లేని యుద్ధ భయాన్ని సృష్టించి దేశ ప్రజలను శ్రేయోభిలాషులకు వచ్చి రాజకీయ పబ్బం గడపడం ఆయనకే చెల్లిందన్నారు. సామాన్య ప్రజలు తినే ఆహారం మీద కూడా జీఎస్టీ వేశారంటే ఆయన ఎంత ప్రమాదకారో మనకు తెలుస్తుందని అన్నారు. దేశ ప్రజల సమస్యలను మరిచిన మోడీ సర్జికల్ స్ట్రైక్ పేరుతో లేని యుద్ధాన్ని సృష్టించి ఎన్నికల్లో లబ్ధి పొందాడని గుర్తు చేశారు. నల్లధనన్ని వెలికి తీస్తానన్న మోడీ పెద్ద నోట్లను రద్దు చేయడం తో తమ వద్దనున్న నోట్లను మార్పిడి చేసుకోవడానికి ఏటీఎంల దగ్గర బ్యాంకుల దగ్గర నిలబడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. రాష్ట్రాల నుంచి కోట్లాది రూపాయలు చెల్లిస్తే రాష్ట్రాలకు వాటా ఇవ్వడం లేదని అన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రభుత్వ పై ఉత్తరి చేసి ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొస్తే ఇప్పుడా చట్టానికి బడ్జెట్ కేటాయించకుండా చట్టాన్ని నీరుగారేలా చేస్తున్నారని ఆయన మండి పడ్డారు. ఒకవైపు సాగును లాభసాటిలోకి తీసుకురావాలని ఉద్యమాలు చేస్తుంటే మరోవైపు రైతు చట్టాల పేరుతో వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 29 చట్టాలను మూడు కార్మిక కోడులుగా మార్చి కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన 10ఏళ్ల కాలంలో దళితులు మైనార్టీలు మహిళల్పై దాడులు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమి మెజార్టీ సీట్లు సంపాదించడం స్వాగతించాల్సిన అవసరం ఉందని అన్నారు. లౌకిక ప్రజాస్వామ్యవాదుల గెలుపు బీజేపీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని గుర్తు చేశారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్‌గా ఆంజనేయులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు , జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు , కందికొండ గీత, దేశ్య నాయక్ , బాల్ రెడ్డి , నరసింహ , శివ , వర్మ , అశోక్ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉపాధి హామీ రక్షణకు జూన్10న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యసాయ కార్మిక సంఘం జిల్ల ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం భూత్పూర్ మండల కార్యాలయం ముందు రాష్ట్ర సదస్సు కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై రాష్ట్ర సదస్సు కరపత్రాలను ఫీల్డ్ అసిస్టెంట్ రాష్ట్ర కార్యదర్శి, ఏ పీడీ విమల తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ రక్షణకై జరిగే రాష్ట్ర సదస్సులో ముఖ్య అతిథులుగా గ్రామీణ అభివృద్ధి. పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క.రాజ్యసభ సభ్యులు (ఎంపీ) శివదాసన్ అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు జీ. నాగయ్య, వెంకటరములు హాజరవుతారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘాల పోరాట ఫలితంగా పార్లమెంటులో యూపీఏ వన్ ప్రభుత్వానికి వామపక్షాల మద్దతు ఇవ్వడం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం 100 రోజుల పని గ్యారెంటీ చేస్తూ చట్టం చేయడం జరిగిందన్నారు. దీనినిచిన ఘనత వామపక్షాలది వ్యవసాయ కార్మిక సంఘాలదని అన్నారు. మన రాష్ట్రంలో 54 లక్షల జాబ్ కార్డులలో కోటి 20 లక్షల హామీని పటిష్టంగా అమలు చేయడం కోసం పేర్లు నమోదు చేసుకున్నారని అన్నారు. డిమాండ్‌కు అనుగు ణంగా కూలీలందరికి పనికల్పించడం లేద న్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని, ఉపాధి పని చేస్తున్న కూలీలకు కనీసం రోజుకు రూ.600లు చెల్లించాలని డిమాండ్ చేశారు. శ్రమకు తగ్గ ఫలితం రావడంలేదని, ఫీల్డ్ అసిస్టెంట్లను రెగ్యులరై జేషన్ చేయాలని కోరారు. మండుటెండలో పనిచేసిన రోజు కూలి రూ.90ల లోపు పడుతుందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పని ప్రదేశంలో టెంట్లు, మంచినీరు తదితర సౌకర్యాలు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతోందని విమర్శించారు. ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు సరైన వేతనాలు రాకపోవడం దారుణం అని అన్నారు. ఉపాధి పని ప్రదేశాలలో టెంట్లు, మంచినీరు సౌకర్యాలు ఉండా లని చట్టంలో చెబుతున్న అవి అమలు జరగకపోవడం అన్యాయమని అన్నారు. ఉపాధి హామీ పని దినాలను 200 రోజులకు పెంచాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి ఆరు వందల రూపాయలు ఇవ్వాలని, పని ప్రదేశాలలో మంచినీరు టెంట్లు మొదలగు సౌకర్యాలు కల్పించాలని పలుగు, పారా పదునుకు ప్రత్యేక నిధి కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ రాష్ట్ర సదస్సు కు ఉపాధి కూలీలు ఫీల్డ్ అసిస్టెంట్లు ఈజీఎస్ సిబ్బంది మెట్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్,తిరుపతయ్య,చెన్నయ్య , బలమసయ్య తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తతో మూల్యాంకనం నిర్వహించాలి

- క్యాంపు అధికారి డా.శ్రీధర్ సుమన్ - ప్రారంభమైన సప్లిమెంటరీ స్పాట్ వ్యాల్యుయేషన్



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఇంటర్మీడియట్ స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో వివిధ సబ్జెక్టుల వారు మూల్యాంకనాన్ని జాగ్రత్తగా నిర్వహించాలని క్యాంప్ అధికారి , జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ అన్నారు. బుధ వారం తెలుగు, ఇంగ్లీష్, సంస్కృతం, సివిక్స్, గణి తం, ఫిజిక్స్, ఎకనామిక్స్ ఏడు సబ్జెక్టుల ప్రారంభం సందర్భంగా ఎగ్జామినర్లకు తగు సూచనలిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పాట్ వ్యాల్యువేషన్ క్యాంపులో విధులు నిర్వహించేవారు బోర్డు నిబంధనల మేరకు జాగ్రత్తగా మూల్యాంకనం చేయాలని అన్నారు. నిబంధనల మేరకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ప్రిన్సిపాళ్లు, జూనియర్ లెక్చరర్లు ఈ మూల్యా ంక నంలో పాల్గొన్నారు. బాలుర జూనియర్ కళాశాలలో స్పాట్ వ్యాల్యు యేషన్ క్యాంపులో కీలక విధులు నిర్వర్తిస్తున్న వ్యాల్యువేషన్ అధికారుల వివిధ రిజి స్టర్లను, వసతులను, పని తీరును పరిశీలించి ఎగ్జా మినర్లు తీసుకో వాల్సిన జాగ్రత్తలపై వివరి ంచారు. మొదటి స్పెల్ మూల్యాంకన సిబ్బంది నియామకం తో పాటు క్యాంపు ఏర్పాట్లలో భాగంగా నీరు, ఫ్యాన్లు, డ్యుయల్ డెస్కులు, వాష్ రూంలు, క్యాంటీన్ తదితర ఏర్పాట్లు చేసినట్లు క్యాంపు అధి కారి తెలిపారు. మూల్యాంకన సిబ్బంది క్యాంపు వేళలను ఖచ్చితంగా పాటిం చాలని ఉదయం 10 గం. ల నుంచి సాయంత్రం 5 గం. ల వరకు ఉద యం 15 పేపర్లు, మధ్యాహ్నం 15 పేపర్లు మదింపు చేయడానికి ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. సిబ్బంది తమ-తమ సెల్ ఫోన్లను ఛీఫ్ ఎగ్జామినర్ల వద్ద ఉంచాలని, మూ ల్యాంకన సమయంలో సెల్ ఫోన్లలో మాట్లాడరాదని సూచించారు. అనధికార వ్యక్తులు క్యాంపులో తిరగరాదని,సిబ్బంది అందరూ తప్పనిసరిగా ఐడెం టిటీ కార్డులు ధరించాలని సూచించారు. మూ ల్యాంకనంలో మార్కుల నమోదు, టోటలింగ్, బబ్లింగ్ తదితర అంశాల్లో చీఫ్ ఎగ్జామినర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లో మూల్యాంకన సిబ్బందిని తప్పక రిలీవ్ చేసేలా జిల్లా అధికారులు కళాశాలలకు తగు ఆదేశాలు జారీ చేయాలని, బోర్డు ద్వారా నియామకం అయి, రిలీవ్ చేయని కాళాశాలలకు నోటీస్ లు జారీ చేసి పెనాల్టీలు విధించడం జరుగుతుందని, ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేట్ కళాశాలల ప్రిన్సిపాళ్ల అధ్యాపకులను సకాలంలో మూల్యాంకన కేంద్రానికి పంపించాలని సూచించారు. ఈ సమావేశంలో ఛీఫ్ కోడింగ్ అధికారి రాజేశ్వర్ రావు, ప్రిన్సిపాళ్లు భగవంత చారి,ఉమా మహేశ్వర్, అధ్యాపకులు రవీందర్, ఏసీఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ , బీజేపీ అక్రమ బంధమే.. బీజేపీని గెలిపించింది

- గెలిచినా.. ఓడిన.. ప్రజల మధ్య ఉంటా
- నైతిక విజయం తనదేనన్న వంశీ

నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ అక్రమ బంధమే బీజేపీని గెలిపించిందని కాంగ్రెస్ పార్టీ సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు , కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే వాకటి శ్రీహరి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి మైనార్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొత్వాల్ తో కలిసి విలేకరులతో మాట్లాడారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం లో ప్రజా సమస్యలపై అవగాహన తెచ్చుకునేందుకు రాహుల్ గాంధీ స్ఫూర్తితో చేప ట్టిన న్యాయ యాత్ర మొదలుకొని ఎన్నికలు ముగిసే వరకు నా గెలుపు కోసం నాతో నడిచిన ప్రజాప్రతినిధులకు కాంగ్రెస్ పార్టీ విభాగాల అధ్యక్ష కార్యదర్శులకు ఎమ్మెల్యేలకు కృతజ్ఞతలు తెలిపారు. నా గెలుపు కోసం ఓట్లు వేసిన ఓటర్లకు బ్యాలెట్ ఓటు వేసిన ఉద్యోగులకు నా కోసం పని చేసిన పత్రిక విలేకరులు సోషల్ మీడియా వారికి ప్రత్యేకంగా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి నీ నైతికంగా దెబ్బ తీసేందుకు బీఆర్ఎస్, బీజేపీలు కలిసి అక్రమ బంధంతో నా ఓటమికి కారకులయ్యారని ఆరోపించారు. నేను విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ అవగా హనతో క్రియాశీలక రాజకీ యాలలో ఉన్నానని, నిర్మాణం తెలిసిన వ్యక్తిని ఎన్నికల్లో ఓడినా.. గెలిచిన ప్రజల పక్షాన ఉంటానని కళ్లల్లో కన్నీరు తిప్పు కుంటూ బాధతో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించే పార్టీలో ఎప్పటికి నా సేవలు ఉంటాయన్నారు. ఈ ఎన్నికల్లో నైతికంగా నేను గెలిచానని ఎప్పుడు నా సేవలు పార్టీకి అవసరం ఉన్న ప్ర త్యేక రాజకీయ చర్చలో పాల్గొంటూ నిరంతరం మీతో కలిసి ఉంటానని తెలి పారు. ఈ సమావేశంలో కాం గ్రెస్ నాయకులు ఎన్‌పీ వెంక టేష్, కాంగ్రెస్ పార్టీ అధి కారం ప్రతినిధులు జై ఆఫ్టర్ హర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఆన ంద్ కుమార్ గౌడ్ వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Prl., JUNIOR CIVIL JUDGE JADCHERLA : AT : JADCHERLA
O.S No. 116 of 2024

Between: -
1. Nallabolu Neelamma
2. Nallabolu Shankar Reddy
3. Nallabolu Samyuktha

...Plaintiffs

AND

1. The Thasildar – cum – Jt Sub – registrar, Mandal Revenue Office, Bhoothpur Mandal, Mahabubnagar District.
2. All concerned. ....Defendants

To,
2. All concerned.

...Defendant No.2

Please take notice that, the above-named Plaintiffs have filed a suit for Declaration to declare them as legal heirs of Late Nallabolu Narsimha Reddy who purchased the Plot No.40, in Sy.No.38/A, 38/AA & 38/EE, admeasuring 246Sq.yards or 205.65 Sq.Mtrs situated at Sri Balaji Nagar, Pothulamadugu Village, Bhoothpur Mandal, Jadcherla sub district, Mahabubnagar District by virtue of sale deed vide document bearing No.16571/2019 dated 08.07.2019 bounded by, North : 40' wide Road, South: Plot No. 51, East : 33' wide Road and West : Plot No.41, and the said suit is posted on 19.06.2024, for the objections from "All concerned" who are having any objections. Therefore, it is to inform to general public that, whoever having objections, please appear before the Hon'ble court on 19.06.2024 at 10.30 A.M., either in person or through your Advocate to file your objections in the matter if any, failing which the matter will be decided as per the records available with the court.

/By order of the Hon'ble court /
Sd/
N AJAY REDDY
Advocate
3-2-157, Road No.6, Sathavahana Nagar, L.B.Nagar, Hyderabad – 500074.
Cell: No.7207408044

ఇక పాలమూరు అభివృద్ధిపై దృష్టి : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఎన్నికలు ముగిశాయి.. ఇక పాలమూరు అభివృద్ధి పైనే దృష్టి సారిస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం బూత్ స్థాయి కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకులు వరకు అవిశ్రాంతంగా కృషి చేశారని వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని చెప్పారు . మహబూబ్ నగర్ ప్రజలు డీకె అరుణని మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థిగా గెలిపి ంచా రని చెప్పారు. మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థిగా విజయం సాధించిన డికె అరుణ గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. 10 యేండ్ల బిఆర్ఎస్ పాలనలో 100ఏండ్ల విధ్వంసం జరిగిందని , అది విద్య రం గమే కానీ, వైద్య రంగమే కానీ, ఆర్థిక వ్యవస్థనే కానీ అది ఇది అని కాదు అన్ని వ్యవస్థలు సర్వనాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు మూడు నెలల నుంచి ఎన్నికల కోడ్‌తో అభివృద్ధి పనులు ఆగిపోయాయని, ఇకపైన అభివృద్ధి కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్ అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారని, ఆరోగ్యకరమైన పోటీ వాతావరణంలో డీకే అరుణ కేంద్రం నుంచి అధిక నిధులు తేవాలని , పాలమూరు అభివృద్ధి పైన గురు తర బాధ్యత ఆమెపై ఉందని స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలంతా పాలమూరు అభి వృద్ధి కోరే వారిమే అని ,పాలమూరు అభివృద్ధి విష యంలో ఎంపీకి పూర్తి స్థాయిలో అన్నివిధాలా సహక రిస్తామని, తమకు ఎలాంటి భేషజాలు లేవని కేవలం పాలమూరు అభివృద్ధి మాత్రమే మాకు ముఖ్యమని స్పష్టం చేశారు.ఎంపీగా గెలిచిన డీకే అరుణ కేంద్రం నుంచి ఎక్కువ నిధులు తీసుకురావాలని రాష్ట్రాన్ని లతో కలిపి పాలమూరు జిల్లా అభివృద్ధి వే గంగా చేసేందుకు కృషి చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రదాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, ఎన్‌పీ వెంకటేష్, సత్తూరు చంద్రకుమార్ గౌడ్, ఫయిమ్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సీజే బెనహర్, రాములు యాదవ్, మల్లు నర్సింహ్మారెడ్డి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



రాజాపూర్ : మండలంలోని నాన్‌చేరువు తండా గ్రామ పంచాయతీకి చెందిన భీమ్యానాయక్(50) అనారోగ్యంతో మృతి చెందారు. మృతికి సంతాపం తెలిపిన బీఆర్ఎస్ యు వనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు రూ. 5000లు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇద్గాన్ పల్లి ఎంపీటీసీ వెంకట్ నాయక్, రాజా పూర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు పాండు నాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాయక్, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, జగన్ నాయక్, లక్ష్మణ్ నాయక్, రెడ్యానాయక్ తండావాసులు , యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ఐసీఐసీఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళీమోహన్



నవతెలంగాణ - హన్వాడ

సమాజంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా తీసుకొని చెట్లను పెంచాలని ఐసీఐసీఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళీమోహన్ సూచించారు. బుధవారం మండలంలోని టంకర గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసీఐసీఐ డెవలప్మెంట్ ఆఫీసర్ మురళీమోహన్, ప్రకాష్ , రాయుడు, జుట్ల రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధికారి జుట్ల రవికుమార్ మాట్లా డుతూ ప్రతి మొక్క ఆక్సిజన్ సిలిండర్ లాంటిదని అన్నారు. చెట్లను నరకడం వలన మనమే మన ప్రాణవాయువును పోగొట్టుకుంటున్నామని అన్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలను అదుపు చేయాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని అన్నారు. భావితరాలకు ప్రాణవాయువు అందాలంటే ఇప్పటి నుంచే మొక్కల పెంపకం పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వర్షాలు కురవక కరోకాటకాలు ఏర్పడే ప్రమాదం ఉందని అన్నారు. దీంతో సమాజానికి ఎంతో కీడును తలపెట్టే ప్రమాదం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జాంగిర్ , ఫీల్డ్ అసిస్టెంట్ మల్లేష్ , రాములు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
2
వనపర్తి
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

బడిబాటను విజయవంతం చేయాలి

నవతెలంగాణ - వీపనగండ్ల



ఈనెల 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లకు మండల స్థాయి అధికారులతో బడిబాట సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించే సందర్భంగా బడి ఈడు పిల్లలందరినీ, ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. బడి బాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మణ్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీనారాయణమ్మ, ఏపీఎం బుచ్చన్న సీసీలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్‌లు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

నవతెలంగాణ - అమరచింత



మండల పరిధిలోని కిష్టంపల్లి, ఈర్లదిన్నె, చింత రెడ్డిపల్లి, అమరచింత మున్సిపాలిటీలోని ఎరువుల దుకాణాలను టాస్క్ ఫోర్స్ కమిటీ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. అమరచింతలోని విత్తన దుకాణాలలో లైసెన్సులను, స్టాకు రిజిస్టర్లను, బిల్బుక్కులను ఏడిఏ దామోదర్ ఆధ్వర్యం లో తనిఖీ నిర్వహించారు. అమరచింత పట్టణంలోని శ్రీ శ్రీనివాస పెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణంలో ఎరువుల లైసెన్సులో పొందుపరిచిన రూ.1,11,527 విలువగల సూక్ష్మ పోషకాల అమ్మకాలను వ్యవసాయ అధికారులు నిలుపుదల చేశారు. ఆ దుకాణంలో సరైన వివరాలు లేనందున రైతులకు ఎలాంటి ఎరువులు, విత్తనాలు విక్రయించ రాదని ఆ దుకాణదారునికి ఆదేశించినట్లు తెలిపారు. ఓ 'ఫారంను లైసెన్స్‌లో పొందుపరచుకున్న తర్వాతనే ఎరువులను అమ్మా లని దుకాణదారునికి ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యవసాయ విత్తన దుకాణదారులు సరియైన లైసెన్సులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినయ్‌కుమార్, డిప్యూటీ తహసిల్దార్ రెడ్యానాయక్, హెడ్ కానిస్టేబుల్ రాములు పాల్గొన్నారు.



నేటి ధర్నాను జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు ఎస్.రాజు

నవతెలంగాణ - ఆత్మకూర్

ఉపాధి హామీ సమస్యలు పరిష్కరించాలని జూన్ 6న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఎస్.రాజు ఆత్మకూరు మండలం గుంటిపల్లిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా సందర్భంగా కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన పదేండ్లలో ఉపాధి హామీ పనిని తీవ్రంగా నిర్లక్ష్యం చేశారని, జిల్లాలో ఉపాధి పనులు ముమ్మరంగా నడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం అధికారులు విఫలమయ్యారని, పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు లాంటివి ఏర్పాటు చేయలేదని సమ్మర్ అలవెన్సు ఇవ్వడం లేదని మేట్ల వ్యవస్థను వాచర్లను తీసివేశారని వారిని యధాస్థానంలో కొనసాగించాలని, కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి రూ.600 ఇవ్వాలని సంవత్సరానికి ఒక వ్యక్తికి 200 రోజుల పని దినాలు కల్పించాలని పై డిమాండ్లు పరిష్కరించాలని జరిగే ఈ ధర్నా కార్యక్రమానికి ఉపాధి హామీ కూలీలు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటిపల్లి గ్రామ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నీట్‌లో ఆత్మకూరు విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణానికి చెందిన ఏ.రిషిక జాతీయస్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో 720 మార్కుల గాను 490 మార్కులు సాధించి ప్రతిభ సాధించింది. ఇట్టి విద్యార్థి హైదరాబాదులోని శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్నట్లు తల్లిదండ్రులు సరిత, సురేందర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రజలు రుశికి అభినందనలు తెలిపారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఆవరణంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజశేఖర్ ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించి నాటిన మొక్కలకు నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను కాపాడాలని కోరారు .మొక్కలు నాటడం వలన పర్యావరణాన్ని పరిరక్షించవచ్చున్నారు. కార్యక్రమంలో డీఏవో రాఘవేందర్ వైద్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు ధన్యవాదాలు

- మండల అధ్యక్షులు పరమేష్


నవతెలంగాణ - ఆత్మకూర్



మండలంలోని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన స్వల్ప ఓట్లతో ఓటమి చవి చూడవలసి వచ్చిందని, కావున ఎవ్వరు కార్యకర్తలు అధైర్య పడవద్దని మనోధైర్యంతో ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కష్ట పడిన నాయకులకు, కాంగ్రెస్ కుటుంబ సభ్యులకు, ఓటర్ మహాశయులకు పేరుపేరునా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ రంగారెడ్డికి మాజీ మంత్రి ఘన నివాళి

నవతెలంగాణ - వనపర్తి



రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ రంగారెడ్డికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డిలు ఘన నివాళులర్పించారు. రంగారెడ్డి బుధవారం హైదారాబాద్ హోటల్ దాసపల్లాలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మాజీ నీటిపారుదల ప్రాజెక్టుల చీఫ్ ఇంజనీర్, ప్రభుత్వ సలహాదారు రంగారెడ్డి దశదినకర్మ సంతాపన సభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణంలో రంగారెడ్డి కృషి మరువలేనిదని, పాలమూరు రైతుల భవిష్యత్తు కోసం లక్షలాది ఎకరాలకు శాశ్వత సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దైతే, వారికి సలహాలు, సూచనలు ఇస్తూ నిర్ణీతకాలంలో ప్రాజెక్టులు అందించిన ఘనత రంగారెడ్డిదని వారు పేర్కొన్నారు. శాశ్వత తాగు, సాగు నీరు అందించి ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచారన్నారు. వారి ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చి వారి కుటుంబానికి మనోనిభరాన్ని ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా మాజీ ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

సరళసాగర్ జలాశయంలో మొసలి లభ్యం

- అధికారులకు అప్పగించిన మత్స్యకారులు



మదనాపురం : మండల పరిధిలోని శంకరమ్మ పేటలోని సరళసాగర్ ప్రాజెక్ట్ జలాశయంలో బుధవారం మొసలి లభ్యం అయ్యింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళి పడుతుండగా వారి వలలో భారీ మొసలి చిక్కుకుంది. దాదాపు క్వింటాలున్నర బరువుతో ఉన్న మొసలిని చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి మొసలిని అప్పగించారు.

సాగుకు అవగాహన సదస్సులు.. భూసార పరీక్షలేవి..?



నవతెలంగాణ - వీపనగండ్ల

వ్యవసాయ సాగు పనులకు రోహిణి కార్తీ రావడంతో సాగు మొదలు పెడితే పంటలు దిగుబడులు వస్తాయని రైతుల నమ్మకం. యాసంగి వరి కోతలు పూర్తి కావడంతో వ్యవసాయ పనులను చేసుకొని వానకాలం ఖరీఫ్ పంట సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. వీపనగండ్ల మండలంలో 26,980 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేస్తారని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. సాగు కావలసిన విత్తనాలను ప్రభుత్వం సరఫరా చేస్తుందా అని రైతులు సందేహిస్తున్నారు. సకాలంలో అందకపోతే ప్రైవేటు దుకాణంలో కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చెందుతున్నారు. ప్రవేట్ విత్తన విక్రయదారులను ఆశ్రయిస్తే నాసిరకం విత్తనాలు అంటగట్టే ప్రమాదం ఉంటుందంటున్నారు. వరి, మొక్కజొన్న, వేరుశనగ, మినుములు ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తే నాణ్యమైన విత్తనాలు అందడంతో పాటు ఆర్థిక భారం కూడా తగ్గుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో భీమా, జూరాల, బోరుబావి, చెరువుల కింద వరిసాగు ఎక్కువగా రైతులు సాగు చేస్తూ ఉంటారు. మండలంలో కొన్ని గ్రామాలలో కొంతమంది దళారులు వరి విత్తనాలు తీసుకువచ్చి రైతులకు ఇచ్చి సొమ్ము చేసుకోవడం జరుగుతుంది. రైతులు విత్తనాలు తీసుకెళ్లి సాగుచేసిన ఆశించిన స్థాయిలో దిగుబడి రావడం లేదని పంట దిగుబడి తక్కువ వస్తుందని అధికారుల దృష్టికి గతంలో తీసుకురావడం జరిగింది. అయితే నకిలీ విత్తనాల బెడద వేధిస్తుంది వ్యవసాయంలో సాగు చేయాలంటే రైతులకు పెట్టుబడి ఖర్చులు, ఎరువుల ధరలు పెరిగి, ఖర్చులు పెరగడం, కూలీలు సమయానికి వరి నాట్లు వేయడానికి దొరకకపోవడం అతి కష్టం మీద సాగుచేసిన రైతులు పెట్టుబడులు రాక నష్టపోవడం జరుగుతుంది. ప్రభుత్వం ఎరువులు, విత్తనాలు యంత్రాలు సబ్సిడీపై అందిస్తే రైతులకు కొంత ఊరట లభిస్తుంది. గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారులు, రెవిన్యూ పోలీస్ యంత్రాంగం, ఆకస్మికంగా దాడులు నిర్వహిస్తే నకిలీ విత్తనాలు గుట్టురట్టు అవుతుందని రైతు సంఘాల నాయకులు పేర్కొంటున్నారు. మొక్కుబడిగా కొన్ని షాపుల్లో తనిఖీలు నిర్వహించి కొన్ని షాపుల్లో తనిఖీలు చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. నకిలీ విత్తన విక్రయదారులు ముందుగానే విత్తనాలు నిలువ చేసుకొని వర్షాలు కురియగానే రైతులు అవసరాలను అసరా చేసుకొని వారికి విక్రయిస్తుంటారు. విత్తనం దొరికిందని సంతోషంతో రైతులు దుక్కి దున్ని నాటుతారు. అవి మొలకెత్తాక పోతే మళ్లీ విత్తనం నాటడానికి అప్పులు చేస్తారు. కొన్ని గ్రామాలలో వేరుశనగ విత్తనాలు వేసిన మొలకెత్తలేదని రైతులు తీవ్రంగా ఆందోళన చెందారు. పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తే నాణ్యమైన విత్తనం అందె అవకాశం ఉంటుంది. వ్యవసాయంలో నేల స్వభావం అత్యంత ప్రధానం మొక్క ఎదుగుదలకు అవసరమైన పోషకాలు ఏ స్థాయిలో అందుతున్నాయో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు కీలకం. ఫలితాల ఆధారంగా నేల సారంపై అవగాహన వస్తుంది. దానికి అనుగుణంగా రైతులు పంటలు సాగు చేస్తూ తగిన మోతాదులో ఎరువులు వాడితే అధిక దిగుబడులు సాధించేందుకు ఆస్కారం ఉంటుంది. అయితే కొన్ని ఏళ్లుగా భూసార పరీక్షలు నిలిచిపోయాయి. వేసవిలో పొలాల చేల నుంచి మట్టిని పరీక్షించి భూసార పరీక్షలు చేసి రైతులకు సలహాలు సూచనలు దించాల్సిన వ్యవసాయ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నాయి. గతంలో ప్రభుత్వం సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌ల ద్వారా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులతో భూసార పరీక్షలు నిర్వహించేది. అందుకు అనుగుణంగా పరికరాలు బడ్జెట్ కేటాయింపు ఉండేది. 2019 నుంచి భూసార పరీక్షలు చేయడం నిలిచిపోయిందని రైతులు పేర్కొంటున్నారు. 2018లో అప్పటి ప్రభుత్వం నిధులు కేటాయించి భూసార పరీక్షలు నిర్వహించేది. జిల్లా కేంద్రంలో సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ఉండేది. రైతులను సేకరించిన మట్టి మండలస్థాయి అధికారులు జిల్లా కేంద్రానికి తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించి రైతులకు వివరాలు తెలియజేసేవారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్టి నమూనా పరీక్షలు చేయడం మండలస్థాయిలో నిలిచిపోవడం జరిగింది. కొంతమంది మట్టి నమూనాలు తీసుకొని రైతుల జిల్లా కేంద్రానికి సాయిల్ టెస్టింగ్ ల్యాబ్‌కు వెళుతున్నారు. చాలామంది రైతులు దూర భారం అవగాహన లేమితో భూసార పరీక్షలకు ముందుకు రావడం లేదు. మండల స్థాయిలో క్లస్టర్‌కు వ్యవసాయ ఏఈఓలను నియమించి, రైతులకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో రైతు వేదికల నిర్మించింది. రైతు వేదికలో భూసార పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెస్టింగ్లను ఏర్పాటు చేసి, క్లస్టర్ల స్థాయిలో వాటిని సేకరించి పరీక్షలు నిర్వహిస్తే రైతులకు ఉపయోగముండేది. ఆ దిశగా నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వేదికల్లో పూర్తిస్థాయిలో భూసార పరీక్షలు నిర్వహించే విధంగా నిధులు కేటాయించి భూసార పరీక్షలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

భూసార పరీక్షలు నిర్వహించాలి..



క్లస్టర్ పరిధిలోని రైతు వేదిక భవనంలో భూసార పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం పరికరాలు, నిధులు కేటాయించి సిబ్బందిని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహిస్తే ఆయా గ్రామాల రైతులకు ఉపయోగం ఉంటుంది.

– బాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు

సబ్సిడీపై యంత్రాలు ఇవ్వాలి..



పంటల సాగు పెట్టుబడి పెరిగి పోతుంది. కూలీల ఖర్చులు పెరిగి పోతున్నాయి. సరైన సమయంలో కూలీల కొరత తీవ్రంగా ఉంటుంది. రైతులకు సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, యంత్రాలు ప్రభుత్వం అందిస్తే రైతులకు ఉపయోగం ఉంటుంది.

– ఈశ్వరయ్య, రైతు, గోవర్ధనగిరి.

దిగుబడి తగ్గి నష్టపోతున్నాం..



వ్యవసాయ శాఖ ఏటా భూసార పరీక్షలు నిర్వహించి సీజన్లవారీగా రైతులకు వేసుకునే పంటలపై అవగాహన కల్పించాల్సి ఉంటుంది. భూసార పరీక్షలు చెయలేకపోవడం తో రైతులు సాగు చేసిన పంటలు దిగుబడి లేక తీవ్రంగా నష్టపోవడం జరుగుతుంది.

– ఆలకుంట రాజు, రైతు, పుల్గర్‌చర్ల.

భూసార పరీక్షలకు పరికరాలు లేవు..



మండలస్థాయిలో భూసార పరీక్షలు నిర్వహించేందుకు పరికరాలు లేవు. కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వం భూసార పరీక్షలకు ఎలాంటి బడ్జెట్ కేటాయించడం లేదు. ఆసక్తి ఉన్న రైతులు చేను పొలం నుంచి మట్టి న మూలలను క్రమబద్ధ చరిత్రలో సేకరించి జిల్లా కేంద్రంలోని సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ కు తీసుకురావాలి. అక్కడే సాయిల్ టెస్ట్ చేసి రిపోర్టులు అందిస్తాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరై ఆదేశాలు వస్తే మళ్లీ క్షేత్రస్థాయిలో పరీక్షల నిర్వహిస్తాం. ఖరీఫ్ సీజన్లో పంటల సాగుపై ఏఈఓ ల చేత అవగాహన కల్పిస్తున్నాం.

– డా.కేశ్వర్ గౌడ్, మండల వ్యవసాయ అధికారి.

నేడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

నవ తెలంగాణ - వీపనగండ్ల

జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేసే కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని, పనిముట్లకు రోజువారి డబ్బులు చెల్లించాలి, కూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు గురువారం నిర్వహించే ధర్న కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, నిరంజన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిస్టుల మద్దతుతో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం తెచ్చి కూలీలు వలస వెళ్లకుండా గ్రామంలోని పనులు కల్పించేందుకు ఉపాధి పనులు కల్పించడం జరిగిందన్నారు. మండుటెండల్లో ఉపాధి కూలీలు పనిచేస్తున్న వారికి వసతులు కల్పించడం లేదని చేయడం లేదన్నారు. గిట్టుబాటు కూలి చెల్లించడం లేదన్నారు. గతంలో సమ్మర్ అలవెన్సులు చెల్లించేవారని కానీ నేడు చెల్లించడం లేదన్నారు మళ్లీ సమ్మర్ అలవెన్స్ పునరుద్ధించాలన్నారు పనిముట్లకు రోజువారిగా 20 రూపాయలు చెల్లించాలన్నారు. వందరోజుల నుంచి 200 రోజుల పెంచాలని, లేకుంటే ప్రతికూలికి వంద రోజులు కల్పించాలన్నారు. కొలతలు లేకుండా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని, మెట్ల వ్యవస్థను పునరుద్ధించాల ని అన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున హాజరై ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఎంపీ అభ్యర్థి విజయంతో బాధ్యత పెరిగింది

- టీపీసీసీ కాంగ్రెస్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ వెంకటేష్

నవతెలంగాణ - వనపర్తి



మంగళవారం వెలువడిన ఎంపీ ఎన్నికల ఫలితాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి 94,414 ఓట్ల మెజారిటీతో గణ విజయం సాధించడంతో కాంగ్రెస్ పార్టీకి మరింత బాధ్యత పెరిగిందని టీపీసీసీ కాంగ్రెస్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ ధ్యారపోగు వెంకటేష్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారీ మెజారిటీతో గెలుపొందిన డాక్టర్ మల్లు రవికి కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నియోజకవర్గంలో ఎంపీ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, గుడ్ మార్నింగ్ వనపర్తి పేరుతో ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు వనపర్తి పట్టణంలో ఉండే మున్సిపల్ పరిధిలోని వార్డులు, మండలాలు, గ్రామాలు, పాదయాత్ర చేసుకుంటూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో ఎమ్మెల్యే సక్సెస్ కావడంతోనే నియోజకవర్గంలో మెజార్టీని ఇవ్వగలిగామని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అన్ని వర్గాలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, డాక్టర్ మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే చేసిన పాదయాత్ర ఫలితానిచ్చిందన్నారు.

కక్షపూరిత పాలన వల్లనే ప్రజలు తిరగబడ్డారు

- టీడీపీ ఫలితాలపై తెలంగాణ రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ జనరల్ సెక్రటరీ డి.అశోక్ రావు

నవతెలంగాణ - ఆత్మకూరు



ఆత్మకూరు పట్టణంలోని ప్రముఖ న్యాయవాది, తెలంగాణ రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ జనరల్ కార్యదర్శి డి.అశోక్ రావు బుధవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ విజయంపై పలు విషయాలు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేస్‌లో తెలుగుదేశం పార్టీ తిరుగులేని పార్టీగా విజయం సాధించినదని, దానికి ప్రజలు ఇచ్చిన తీర్పే నిదర్శనం అనీ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాలనలో కక్షపూరిత పాలన కొనసాగించడం వలన ప్రజలు తిరుగుబావుట ఎగురవేశారని ఆయన పేర్కొన్నారు. అందుకు ఉదాహరణగా చంద్రబాబు నాయుడుని స్కిల్ డెవలప్మెంట్ పథకంలో నిధులు పక్కదారి మళ్లించారని అక్రమంగా కేసు పెట్టారని, అది నిరాధారణమైనదని, ఎలాంటి ఆధారాలు లేవని కావున త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు చంద్రబాబు నాయుడు బయటకు వస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రజలకు అందే పథకాలు అందరికీ అందివ్వలేదని, స్వార్థపూరిత రాజకీయంతో కొందరికి మాత్రమే అందడంతో ప్రజలు ఓటు ద్వారా సమాధానం ఇచ్చారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ ఆపద సమయంలో అండగా ఉన్నందున, జనసేన పార్టీతో కలిసి నడిచినందున ఆ పార్టీతో పెట్టుకోవడం పొత్తు పెట్టుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి రాష్ట్రాలలో ఐటి రంగాన్ని మొదటిగా తీసుకువచ్చి అభివృద్ధి చేసిన వ్యక్తిగా చంద్రబాబు నాయుడు అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.

శాశ్వత ఉద్యోగాలు కార్యరూపం దాల్చేదెప్పుడు..?

- రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి సర్కిల్‌లో సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూములను ఇచ్చిన వారికి శాశ్వత ఉద్యోగం ఇస్తామని అధికారులు చెప్పినప్పటికీ కార్యరూపం దాల్చలేదని, ఆ హామీని ఎప్పుడు అమలు చేస్తారని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే.ఈశ్వర్ రావు డిమాండ్ చేశారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ వనపర్తి సర్కిల్ జనరల్ బాడీ సమావేశం సీఐటీయూ ఆఫీసులో ఎల్.ఆనంద్ గౌడ్ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె.ఈశ్వర్ రావు పాల్గొని ప్రసంగించారు. భూములు కోల్పోయిన వారు ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్నారని, ఆర్టిజన్స్‌గా గుర్తించడానికి అన్ని అర్హతలు ఉన్నవారు చాలా మంది ఉన్నారని ఆయన గుర్తు చేశారు. కాంట్రాక్టర్లు, అధికారులు నిర్లక్ష్యంతో లబ్ధిదారులు నష్టపోయారని ఆయన విమర్శించారు. పీస్ రేట్ కార్మికులకి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగస్తులకి చాలా పని ఒత్తిడి ఉందని, సర్వీస్ల కనుగుణంగా ఉద్యోగ నియామకాలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి యూనియన్ గౌరవాధ్యక్షులు పుట్ట ఆంజనేయులు ప్రసంగిస్తూ గత ప్రభుత్వం విద్యుత్ ఉద్యోగులపై అనేక రకాలు పని ఒత్తిడికి గురిచేసిందన్నారు. ఆర్టిజన్ రెగ్యులర్ చేస్తామని చెప్పి చేయలేదని వాపోయారు. సమావేశంలో కంపెనీ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ.మోహన్, సర్కిల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. మస్తాన్, బాలరాజు, కోశాధికారి ఎల్.ఆనంద్ గౌడ్, నాయకులు నరసింహ, వివేక్, చాణిక్య పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి కృషి చేయండి : జిల్లా జడ్జి

నవతెలంగాణ–వనపర్తి



జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కా రమయ్యేందుకు పోలీసులు కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సునీత, జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణమూర్తికి సూచించారు. వనపర్తిలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కృష్ణ మూర్తితో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జాతీయ లోక్ అదాలత్‌ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్నట్లు తెలిపారు. లోక్ అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కోర్టు ఫీజులు, సమయం వృథా కావని ప్రజలకు సూచించాలన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడు తూ ఈనెల శనివారం 8వ తారీకున వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున జాతీయ లోకాదళత్ సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయస్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని అవగాహన కల్పిస్తామని తెలిపారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరు వర్గాల వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకో వద్దని, ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలన్నారు.

అందుకోసం రాజీమార్గం రాజమార్గం అని వారికి అర్థమయ్యే విధంగా తెలుపాలని జిల్లా పోలీస్ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు జాతీయ లోక్ అదాలత్ సాధ్యమైనంతవరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ పడేలా చూడాలని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీ కాదగిన కేసులలో రాజీ కేసుల శాతాన్ని పెంచాలని సూచించారు.

హత్యాయత్నాన్ని ఛేదించిన పోలీసులు

- ఇద్దరు నిందితుల అరెస్టు, రిమాండ్ తరలింపు

నవతెలంగాణ–పెబ్బేరు

ఈనెల 2వ తేదీన పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని కిష్టారెడ్డిపేట మాంటిసోరి ప్లే వే స్కూల్ కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్‌పై జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు చేదించారు. బుధవారం సాయంత్రం ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కిష్టారెడ్డిపేట సమీపంలోని మాంటిసోరి ప్లే వే స్కూల్‌లో పీఈటీగా పని చేస్తున్న కంచిరేవుపల్లి గ్రామానికి చెందిన పాలెం మహేష్ అనే టీచర్‌ను పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ గౌడ్ ఉద్యోగం నుంచి తొలగించడంతో అది మనసులో పెట్టుకొని రాజేందర్ గౌడ్ భార్య ప్రత్యూష సహాయంతో రాజేందర్ గౌడ్‌పై 2వ తేదీ అర్ధరాత్రి పాఠశాల ఆవరణలోకి వెనుక భాగంలో నుంచి గోడదూకి వచ్చి ఆయన నిద్రిస్తున్న గదిలోకి వెళ్లి కత్తితో మెడపై విచక్షణ రహితంగా దాడి చేయగా మెడ భాగంలో తీవ్రమైన గాయం కాగా రక్తస్రావం కావడంతో చనిపోయాడని భావించి అక్కడి నుంచి పారిపోయాడని పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు తన భర్తను కత్తులతో దాడి చేసి పారిపోయారని అక్కడే ఉన్న మేస్త్రీలకు అతని భార్య చెప్పగా అతని కుటుంబ సభ్యులు వచ్చి స్థానిక ఆస్పత్రికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

ఆమెకు తెలియనట్టుగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే బాధితుడి భార్య ప్రత్యూషతో నిందితుడు పాలెం మహేష్ చనువుగా ఉండడం చూసి రాజేందర్ గౌడ్ జీర్ణించుకోలేక ఆయ నను పనిలో నుంచి తొలగించడంతో ఈ ఘాతకానికి పాల్ప డినట్లు నిందితుడు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడు పాలెం మహేష్ బాధితుడి భార్య ప్రత్యూష ఇద్దరు కలిసి పథకం ప్రకారం హత్య చేయాలని నిర్ణయించుకొని పాఠశాలలోని కుక్కలను గదిలో బంధించి ఆయన నిద్రిస్తున్న గది తలుపులు కూడా తెరిచి ఉంచే విధంగా భార్య సహకరించడంతో నిందితుడు పాలెం మహేష్ కత్తితో దాడికి పాల్పడినట్లు పోలీసులు వివరించారు.

బుధవారం తెల్లవారుజామున నిందితుని కంచిరావుపల్లిలో అదుపులోకి తీసుకొని విచారించి బాధితుడి భార్య ప్రత్యూషను కూడా అదుపులోకి తీసుకొని వారి నుండి సెల్ ఫోన్లు, పల్సర్ బైక్, కత్తులు, బట్టలను స్వాధీనం చేసుకుని ఏ–1 పాలెం మహేష్, ఏ–2, ప్రత్యూషలపై ఐపీసీ సెక్షన్ 307 క్రింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్టు ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. కొత్తకోట సీఐ రాంబాబు ఆధ్వర్యంలో కేసును త్వరితగా చేదించడంతో జిల్లా ఎస్పీ వారిని అభినందించినట్లు పోలీసులు తెలిపారు.



ఉద్యమకారులను గుర్తించకపోతే ఉద్యమిస్తాం

- మలిదశ తెలంగాణ ఉద్యమకారులు

నవతెలంగాణ - బల్మూరు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించిన తొలి, మలిదశ ఉద్యమకారులను గుర్తించకపోతే మరోసారి ఉద్యమిస్తామని మలిదశ తెలంగాణ ఉద్యమకారులు పాత్కుల సురేష్, పాత్కుల గణేష్, తమటం విజయకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బల్మూరు మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట మలిదశ తెలంగాణ ఉద్యమకారులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ కొందరిని మాత్రమే తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించి సన్మానించడం, అసలైన ఉద్యమకారులను గుర్తించకపోవడం హేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నట్లుగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి వారికి 250 గజాల స్థలాన్ని కేటాయించి గృహ నిర్మాణం చేసి ఇవ్వాలన్నారు. వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులపై నమోదైన పోలీస్ కేసులను ఎత్తివేయాలని, వివిధ రాజకీయ పదవులు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అసలైన ఉద్యమకారులను గుర్తించకపోతే, ఉద్యమకారులందరిని సమయత్వం చేసి మరో పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఎలాంటి నిరసనలకైనా వెనకాడబోమన్నారు. కార్యక్రమంలో క్రాంతి కుమార్, శ్రీకాంత్, బాలీశ్వర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ వర్క్ షాప్‌ను



నవతెలంగాణ-అచ్చంపేట

అమ్రాబాద్ మండలం మాధవన్‌పల్లి గ్రామంలో భారత్ విద్యా ఉద్యమం ఆధ్వర్యంలో ఇంగ్లీష్ వర్క్ షాప్‌ను బుధవారం ప్రారంభించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని భారత్ విద్యా ఉద్యమం వ్యవస్థాపకులు టీచర్ గాజుల వెంకటేష్ అన్నారు. విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఇంగ్లీష్ పైన ఏ విధంగా పట్టు సాధించాలో మెలకువలు ప్రొజెక్టర్ స్క్రీన్ పైన వివరించారు. ఏ భాష నేర్చుకోవాలన్న వినడం, మాట్లాడటం, చదవడం, రాయడం భాష నైపుణ్యాలు తప్పనిసరి అని, అలా కాకుండా ఇంగ్లీష్‌ని చదవడం, రాయడం ద్వారా మాత్రమే నేర్చుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. ముందుగా ఇంగ్లీష్ వినడం, మాట్లాడటం పైన దృష్టి పెట్టి వాటిని అభ్యాసం చేయాలని సూచించారు. అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియంలోకి మారిన ఈ తరుణంలో విద్యార్థులు బాగా చదవాలన్న, ఏ ఉద్యోగం సాధించాలన్న, ఏ రంగంలో నైనా రాణించాలన్న ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించడం చాలా అవసరం. కాబట్టి అందరూ దీనిపై శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత్ విద్యా ఉద్యమం సహా వ్యవస్థాపకులు కల్ముల భౌతిక, ప్రతినిదులు గాజుల శంకర్, అవుట పర్వతాలు, మోటమారి వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు చెట్టుక్రింది మల్లయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ వంద శాతం పూర్తి చేయాలి

- డాక్టర్ రవికుమార్



నవతెలంగాణ-ఉప్పునుంతల

ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సదగోడు, ఉప్పునుంతల ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వ్యాక్సిన్ జరుగుతున్న తీరును పరిశీలించారు. సబ్ సెంటర్లలో వ్యాక్సిన్‌కు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ప్రతి బుధవారం, శనివారం నిర్వహించే వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో చిన్నారులకు వ్యాక్సినేషన్ 100 శాతం పూర్తి చేయాలని, అదేవిధంగా ఆరోగ్య ఉపకేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించాలని, వ్యాక్సిన్ నిల్వ చేయు పద్ధతిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని తెలిపారు. అదే విధంగా జులై మొదటి వారంలో అడల్ట్ బీసీజీ వ్యాక్సినేషన్ 18 సంవత్సరాలు పైబడిన వారికి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎంపీహెచ్ఓ కేశవులు, డీఐఓ డాక్టర్ రవికుమార్, ఫార్మసిస్ట్ శ్రీనివాసులు, ఎంపీహెచ్ ఈఓ మధు నాయక్, పీహెచ్ఎన్ జోన్స్, ఏఎన్ఎం లక్ష్మి, దేవి, వీణ పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

- జిల్లా నాయకులు నందిపేట భాస్కర్



నవతెలంగాణ - తెలకపల్లి

ఈనెల 10న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు - సవాలు అనే అంశంపై హైదరాబాదులోని సుందర విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు నందిపేట భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో రాష్ట్ర సదస్సుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాగయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకట్ రాములు, ముఖ్య హద్దులుగా సదస్క హాజరవుతారని తెలిపారు. అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు వ్యవసాయ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వ్యాకాస నాయకులు రామకృష్ణ ,సిఐటియు నాయకులు బండారు హుస్సేన్, హమాలి సంఘం నాయకులు వెంకటయ్య, రాముడు, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అకస్మాత్తుగా చిన్నారి మృతి

నవతెలంగాణ-కోడేరు



మంగళవారం రాత్రి కోడేరు మండల కేంద్రానికి చెందిన కోడేరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పుట్ట రాముడు కూతురు పి.అక్షయ(8) అకస్మాతుగా చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న కోడేరు మండల మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్ రావు ఆ చిన్నారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పుట్ట రాముడు ను కలిసి వారి కుటుంబానికి మనోధైర్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడేరు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు యువకులు పాల్గొన్నారు.

మారిన చట్టాల మీద జిల్లా పోలీసులకు శిక్షణ

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్



నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆదేశాల మేరకు భారతదేశంలో మారుతున్న చట్టాల మీద, సెక్షన్ల మీద జిల్లాలో ఉన్న 600 మంది పోలీసులకు దఫాల వారిగా శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని ఏఎస్పీ సీహెచ్.రామేశ్వర్ తెలిపారు. బుధవారం నుండి రెండవ బ్యాచ్ ప్రారంభమైనట్లు తెలిపారు. చట్టాలలో ఉన్న కొన్ని సెక్షన్లు తొలగించడం, వాటి స్థానంలో కొత్త సెక్షన్లను మారుతున్న కాలానికి అనుగుణంగా చేర్చడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న అన్ని స్టేషన్‌లలోని పోలీస్ సిబ్బందికి దఫాల వారిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి బ్యాచ్ 60 మందితో ప్రారంభించి పూర్తి చేశామన్నారు. అలాగే సెకండ్ బ్యాచ్ 60 మంది పోలీసుల తోటి బుధవారం శిక్షణ ప్రారంభించామని జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికారిక సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్ బాబు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పెరుగుతున్న మానవాళి కనుగుణంగా పర్యావరణాన్ని రక్షించుకోవడం ప్రతి పౌరుని బాధ్యతని తెలిపారు. దీని కనుగుణంగా ప్రతి వ్యక్తి మొక్కలను నాటడం అలవాటు చేసుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడిన వారం అవుతామని తెలిపారు. భూభాగంపై 33శాతం అడవులు ఉండాలి. కానీ మానవ అవసరాలకు అనుగుణంగా అడవుల క్షీణత గురవుతుందని తద్వారా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటున్నాయని సకాలంలో వర్షాలు కురవడం లేదని అనావృష్టి సంభవిస్తుందని కావున పౌరులందరూ పర్యావరణాన్ని పరిరక్షించడం తమ బాధ్యతగా భావించి స్వచ్ఛందంగా మొక్కలను నాటి అడవుల పరిరక్షణ కు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాలలో గాని, ఉద్యోగం చేసే ఆవరణ లోగాని పలు రకాల మొక్కలు నాటడం ద్వారా వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుందని మనసుకు హాయి ఇస్తుందని తద్వార పర్యావరణానికి కూడా మేలు జరుగుతుందని కావున ప్రతి ఒక్కరు తమ గృహ సముదాయలలో, ఆఫీసు సముదాయాలలో పలు రకాల మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి.సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.మౌనిక, ఏ.పర్వత రెడ్డి, శ్రీదేవి, శ్రీనివాస్ రెడ్డి, దేవిక, కేశవరెడ్డి, న్యాయవాదులు, పోలీసులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.





ఉప్పునుంతల : మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చెట్లను పెంచి పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటు పడాలని ఎంపీఓ, నారాయణ అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కార్యక్రమంలో మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా వానలు సరిపడ కురవడం మొదలు అవుతాయని చెట్లుంటే క్షేమం లేకుంటే శాపం అన్నట్లు ప్రతిఒక్కరు విధిగా బాధ్యతతో చెట్లను పెంచాలని అవగాహన కల్పించారు. అలాగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గ్రామంలోని స్మశాన వాటికలో గ్రామ పంచాయతీ కార్మికులు, కూలీలతో కలిసి పలు రకాల మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ సింగోటం, పంచాయితీ కార్యదర్శి ఉమాశంకర్, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్, గ్రామ నాయకులు గుద్దటి బాలరాజు, అభితేజ్ రెడ్డి,లాలు గౌడ్, నాగార్జున, సైదులు, లక్ష్మమ్మ, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని ఎంపీడీవో ప్రసన్న కుమారి అన్నారు. పెంటవెల్లి మండలం జటప్రోలు గ్రామంలో వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డితో కలిసి ప్రపంచ పర్యావరణం దినోత్సవం సందర్భంగా వారు మొక్కలు నాటారు. అదేవిధంగా గోపులాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత, ఫీల్డ్ అసిస్టెంట్ చింతలయ్య ఉపాధి హామీ కూలీలతో కలిసి జమ్ములమ్మ దేవస్థానం ప్రాంగణంలో సుమారుగా 100 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యంతో పర్యావరణం కలుషితమవుతుందన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుందని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ రెండు మొక్కలను నాటాలని, వాటిని సంరక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏపీవో మోహన్ కృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్ రవి, ఈసీ జగదీప్ నాథ్, గ్రామస్తులు కృష్ణయ్య యాదవ్, సిరిగిరి శంకర్, పబ్బా లోకం గౌడ్, పెద్ద ఖాజా, నరసింహారెడ్డి, రామిరెడ్డి, హనుమంతు గౌడు, హుస్సేన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అధికారుల ఆదేశాలు పాటించని షాప్ డీలర్లు

- కనిపించని స్టాక్ బోర్డ్
- ప్రదర్శించని లైసెన్స్ సర్టిఫికెట్

నవతెలంగాణ-ఉప్పునుంతల

ఈ వానకాలం ఖరీఫ్ సీజన్లో అందుబాటులో ఉండవలసిన పత్తి విత్తనా రకాలు సీడ్స్ షాపుల నుండి అమ్మకాలు జరుపుతున్న షాప్ లైసెన్స్ యజమానుదారులకు మే నెల నుండి పదేపదే పలుమార్లు నిబంధనలకు విరుద్ధంగా విక్రయించరాదని ఆదేశాలిచ్చిన జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారి సూచనలు ఏమాత్రం లెక్కచేయకుండా గ్రామాల్లోనే కదా ఎవరు చూస్తారులే అన్నట్లు సీడ్స్ షాపులలో నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తూ విత్తన అమ్మకాలు జరుపుతున్నారు. అమ్మకాల పైన ఉన్న శ్రద్ధ నిబంధనల పైన ఏ మాత్రం లేనట్లుగా వ్యవహరిస్తున్న నాగర్ కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం తాడూర్ గ్రామంలో ఉన్న మాధవ్ ట్రేడర్స్ సీడ్స్ సర్టిఫికెట్ ప్రభుత్వం నుంచి లైసెన్సీ పొంది స్టాక్ బోర్డు పత్తి విత్తనాల ప్యాకెట్ ఎమ్మార్పీ ధరలు, లైసెన్సు ప్రదర్శించకుండా రైతులకు కనిపించకుండా నిర్లక్ష్యంగా నిబంధనలు ఏమాత్రం లేనట్లుగా కాలి గోడలతో దర్శనమిస్తున్న షాపును బుధవారం నవతెలంగాణ పరిశీలించగా షాప్ నిర్వహణ కొనసాగుతా ఉంది. షాప్‌లో స్టాక్ బోర్డ్, లైసెన్స్ కనిపించకపోవడంతో సంబంధిత శాఖ మండల వ్యవసాయ అధికారిని చరవాణిలో వివరణ కోరగా.. సీడ్స్ స్టాక్ లేదేమో అందుకే స్టాక్ బోర్డులో రాయలేదేమోనని సమాధానం ఇచ్చారు.





స్టాక్ బోర్డు, ధరల పట్టిక ఏర్పాటు చేయాలి..

స్టాక్ బోర్డు, ధరల పట్టిక సీడ్స్ షాపులలో ఏర్పాటు చేయాలని ఎప్పటికప్పుడు స్టాక్ బోర్డులో వివరాలు నమోదు చేయాలని ఏవో అధికారి మాకు సూచించారు. కానీ నేను ఇప్పటివరకు స్టాక్ బోర్డు ఏర్పాటు చేయలేదు. ఒకటి రెండు రోజులలో స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేస్తా.

- మాధవ్ ట్రేడర్స్, యజమాని మాధవ్

స్టాక్ బోర్డు, లైసెన్స్ ఏర్పాటు చేయాలి..

సీడ్స్ షాపులలో స్టాక్ బోర్డు, లైసెన్స్ కచ్చితంగా ఏర్పాటు చేయాలి అని ముందే చెప్పాం. రైతులకు ధరలు కనిపించే విధంగా ప్రదర్శించాలి. షాపులను సందర్శిస్తాను. లేనియెడల చర్యలు తీసుకుంటాం.

- సునీత, మండల వ్యవసాయాధికారి, ఉప్పునుంతల

వర్మీ కంపోస్ట్ పై శిక్షణ



నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం పాలెంలో బుధవారం వర్మీ కంపోస్ట్ పై మూడు రోజుల నైపుణ్యత శిక్షణ ఏర్పాటు చేశారు. శిక్షణలో భాగంగా మొదటి రోజు స్టాక్ చేశారు. ఈ సందర్భంగా కెవికె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ టి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్‌పీఎల్ స్కీంలో భాగంగా వర్మీ కంపోస్ట్ పై స్టాక్ చేశారు. ఈ క్రమంలో నేలలో భూసారాన్ని పెంచడానికి, పోషక లభ్యత పెంచడానికి వర్మీ కంపోస్ట్ చాలా ఉపయోగపడుతుందని, అదేవిధంగా పశువుల పేడ, చెత్త పదార్థాలను ఉపయోగించి నాణ్యమైన వర్మి కంపోస్ట్‌ను తయారు చేయడానికి ఉపయోగపడుతుంన్నారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

'మండలాలకు చేరుతున్న పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు'

నవతెలంగాణ-కందనూలు

ఈ నెల 12న పాఠశాలలు ప్రారంభం కాగానే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెస్ట్ బుక్స్ గోదాం నుండి జిల్లాలోని వివిధ మండలాలకు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని డీఈఓ గోవిందరాజులు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు, బోధన ఎక్స్ట్రా కరికులరం పుస్తకాలను మండల కేంద్రంలోని యంఈఓ కార్యాలయాలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఈవో మాట్లాడుతూ రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు అన్ని మండలాల కేంద్రాలకు చేరుతాయని, పాఠశాలలు తెరవగానే విద్యార్థులకు పంపిణీ చేసేలా ఆయా పాఠశాలల హెచ్ఎంలకు పుస్తకాలను ముందుగానే పంపిణీ చేయాలని తెలిపారు. ఈనెల 6 నుంచి బడిబాట ప్రారంభం కానున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా టెస్ట్ బుక్స్ మేనేజర్ కురుమయ్య, పర్యవేక్షకులు నాగేందర్, టీచర్ వెంకటేశ్వర శెట్టి, సిబ్బంది ఉన్నారు.

సబ్ జైల్ ఆకస్మిక తనిఖీ





నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశానుసారం నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జ్ డి.రాజేష్ బాబు జిల్లాలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను, వంట రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. కూరగాయలు, బియ్యం, నిత్యవసర వస్తువులను, తనిఖీ చేశారు స్టోర్ రూమ్, బాత్రూంలను పరిశీలించారు. జైలులోని సీసీ కెమెరాలు పనిచేసే విధంగా చూడాలన్నారు. లైబ్రరీని సందర్శించి ఖైదీలకు సరిపడా పుస్తకాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సబ్ జైల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రటరీ జి సబితా, జైలు సిబ్బంది కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లాపూర్ గడ్డ కాంగ్రెస్ కంచుకోటగా మరోసారి నిరూపించుకుంది

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్

నవతెలంగాణ-పెంట్లవెలి



మంగళవారం వెలువడిన ఎంపీ ఎన్నికల ఫలితాలలో మరోసారి కొల్లాపూర్ గడ్డ కాంగ్రెస్ అడ్డ అని నిరూపించుకుంది. ఎన్నడూ లేని విధంగా ఎంపీ ఎన్నికలలో నాగర్‌కర్నూల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి మల్లురవి 94,414 మెజార్టీతో గెలుపొందారు. ఇందులో భాగంగా కొల్లాపూర్‌లో 39,089 ఓట్ల మెజార్టీని కొల్లాపూర్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అందించారు. ఈ మెజార్టీని బట్టి కొల్లాపూర్ ప్రజలు మంత్రి జూపల్లి కృష్ణారావుపై ఎంత విశ్వాసంతో ఉన్నారనేది మరోసారి రుజువయింది. తెలంగాణలోని దాదాపు అన్ని నియోజకవర్గాలలో అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా పార్లమెంట్ ఎన్నికలలో తక్కువ మెజార్టీ వస్తే కొల్లాపూర్‌లో మాత్రం అసెంబ్లీ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ పొందడం విశేషం. మల్లు రవి విజయం వెనకాల తాను చేసినటువంటి ప్రజా సేవ, కాంగ్రెస్ పార్టీపై ప్రజలకున్న విశ్వాసం ఎంతగానో దోహదపడ్డాయి. దీనికి తోడుగా మంత్రి జూపల్లి కృష్ణారావు తన సాయశక్తుల మల్లు రవి గెలుపు కోసం నిరంతరం కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖ్య నాయకులతో సమావేశాలను ఏర్పాటు చేసి కాంగ్రెస్ ఓటు బ్యాంకును మరింత ముందుకు తీసుకెళ్లారు. ప్రజలు కూడా బీఆర్ఎస్‌పై వ్యతిరేకత తమ స్వార్థం కోసం పార్టీ మారుతున్న నేతలపై విశ్వాసా న్ని కోల్పోయారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో దాదాపు చాలా గ్రామాలలో కాంగ్రెస్ మెజార్టీని సాధించి కొల్లాపూర్ గడ్డ జూపల్లి అడ్డాగా రాష్ట్రం మొత్తం తెలిపింది. బీఆర్ఎస్ తమ ఓటు బ్యాంకును బీజేపీ వైపు మళ్ళించి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని చూసిన తమ వ్యూహాలు ఏమాత్రం ఫలించలేదు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పై ఉన్న విశ్వాసం బీజేపీ వ్యూహాలను తిప్పి కొట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీలు మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌లాంటి పథకాలు మహిళలను తెలంగాణ ప్రజలను ఆకట్టుకున్నాయి.

మహిళల సాధికారతతో సమాజాభివృద్ధి

- బాల్యవివాహాలను నిర్మూలిద్దాం
- జిల్లా చైల్డ్ లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల

నవతెలంగాణ-తెలకపల్లి

మహిళల సాధికారతతో సమాజ అభివృద్ధి సాధ్యమని అందరం కలిసి కట్టుగా మూఢనమ్మకాలను, బాల్య వివాహాలను, బాల కార్మిక విధానాన్ని నిర్మూలిద్దామని నాగర్‌కర్నూల్ జిల్లా చైల్డ్ లైన్ 1098 నిర్వాహకురాలు ప్రమీల అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వట్టిపల్లి గ్రామంలో 'బాలల హక్కుల పరిరక్షణపై, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ పై' పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. ప్రతి విద్యార్థి బడిలో ఉండాలని చిన్నారులను పనిలో ఉంచరాదని తెలిపారు. అదేవిధంగా బాలికల చదువుతూనే అంతరాలు రూపుమాపి సమ సమాజం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, మేటు శివ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



కమిటీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

పెద్దకొత్తపల్లి : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ఆయా పాఠశాలల్లో జరుగుతున్న పనులను మూడు రోజుల్లోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ నాగేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్‌లకు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం పాఠశాలలో కిటికీలు, తలుపులు, విద్యుత్ సౌకర్యం వంటి పనులను నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు, ఎంపీవో లక్ష్మణ్ నాయక్, మండల నోడల్ అధికారులు, మండల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవికి సన్మానం

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

ఈనెల 4న వెలువడిన లోక్ సభ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీగా గెలుపొందిన డాక్టర్ మల్లురవిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చింతలపల్లి జగదీశ్వరరావు హైదరాబాదులోని ఎంపీ మల్లు రవి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, పూల బొకేను ఇచ్చి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



రైతు బీమా చెక్కు అందజేత



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం మల్దకల్ పరిధిలోని మల్లెందొడ్డి గ్రామానికి చెందిన రైతు టీ నాగేష్ మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యురాలైన భార్య పద్మమ్మ కు ప్రభుత్వం తరుపున మంజూరైన రైతు బీమా చెక్కును గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. ఆపదలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు ముఖ్య మంత్రికి ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్ర మంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి , వేణుగోపాల్, కౌన్సిలర్ మురళి, మాజీ మండల సంఘం అధ్యక్షుడు సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి : ఎస్పీ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం థీమ్ "మన భూమి" అనే నినాదంతో బుధవారం "జోగులాంబ గద్వాల జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో ఎస్పీ రితిరాజ్ మొక్కలు నాటారు. అదేవిధంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మన భవిష్యత్ తరాల కోసం మన అందరం బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. భవిషత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించాలని". ఈ థీమ్ అధోకరణం, కరువుతో పోరాడుతున్న దేశం కోసం భూమిని మొక్కలతో పునరుద్ధరణ చేయాలన్నారు. కరువును తట్టుకోవడంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఇది ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలను రక్షించడానికి, పునరుద్ధరించడానికి ప్రపంచ పిలుపు, ఇది స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డీఎస్పీ నరేందర్ రావు, ఆర్ ఐ వెంకటేష్, గద్వాల్ ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్, అర్ ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళల రక్షణే షీ టీమ్స్ లక్ష్యం : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వల్ల గానీ,మరే విధమైన వేధింపుల వల్ల గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చని ఎస్పీ యోగేష్ గౌతమ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట జిల్లాలో మహిళల రక్షణ కోసం షీ టీమ్స్, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం లు పనిచేస్తున్నాయని అన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, గృహహింసకు గురైన ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థినులు బస్టాండ్ దగ్గర, గ్రామాలలో, కాలనీలలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లకు గురైనా, ఉద్యోగ మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా, బాలికలపై ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులను ఆశ్రయిస్తే సత్వర న్యాయం చేకూరుస్తామని తెలిపారు. షీ టీమ్స్ ద్వారా జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ ద్వారా మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని, వాటిలో ఫొటోలు, వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712670398 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని, వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని, సదరు వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా షీ టీమ్స్ మే నెలలో అందిన 5 దరఖాస్తులలో , 2 పెట్టీ కేసులు, మిగితవి కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.15 అవగాహన కార్యక్రమాలు, 60 హాట్స్పాట్ చేసినట్లు వివరాలను వెల్లడించారు.

నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆస్పత్రి నిర్మాణ పనులను బుధవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం జరిగిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో గద్వాల జిల్లాలో మెడికల్ కాలేజీ మంజూరు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. దాదాపు మెడికల్ కాలేజీ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిందని, త్వరలోనే అన్ని హంగులతో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చి త్వరలో మెడికల్ కాలేజీ ఆసుపత్రిను ప్రారంభం చేసుకునేవిధంగా కృషి చేస్తామన్నారు. ఈ సంవత్సరం మెడికల్ కాలేజీలో అడ్మిషన్లు త్వరలోనే ప్రారంభించడం జరుగుతుందని, అదేవిధంగా తరగతులను ప్రారంభించి మెడికల్ కళాశాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా పేద ప్రజలకు వైద్యం అందించే విధంగా తమ వంతు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ సహకారంతో కూడా అన్ని విధాలుగా మెడికల్ కాలేజ్ కి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నేతలు గడ్డం కృష్ణారెడ్డి, జీ.వేణుగోపాల్ , ఎంపీపీ విజయ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి నరహరి శ్రీనివాసులు దౌలు, బీఆర్ఎస్ నాయకులు అంగడి బసవరాజ్, మహబూబ్, నవీన్ రెడ్డి, భగీరథ వంశీ, కురుమన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

సురక్షిత ప్రసవాలు చేయాలి : డీఎం హెచ్ ఓ



నవతెలంగాణ - నారాయణపేట

ఏఎన్ సీ రిజిస్ట్రేషన్ పై సమీక్షించి అన్ని ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో నూరుశాతం ఏఎన్సీ రిజిస్ట్రేషన్స్ జరగాలని ఆసుపత్రులలో 4 , 5వ నెలలో పరీక్షలు నిర్వహించి సురక్షిత ప్రసవాలు జరిగేలా చూడాలని డీఎంహెచ్ఓ కే. సౌభాగ్యలక్ష్మి సూచించారు. బుధవారం జాతీయ కార్యక్రమాలపై జిల్లా కేంద్రంలోని డీ ఎంహెచ్ ఓ కార్యాల యంలో వైద్యాధికారులకు, రిపోర్టింగ్ సూపర్‌వైజర్లకు బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్సీడీ కార్యక్రమంలో 30 సంవత్సరాలు పైబడిన యువతీ, యువకులకు బీపీ, షుగర్ నూరుశాతం ఉండేలా ఆన్లైన్లో పొందుపరిచేలా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్. శైలజ, డాక్టర్ జె. సాయిరాం, డాక్టర్ ఎం. రాఘవేందర్ రెడ్డి, డాక్టర్ ఎస్. బాలాజీ రావు, డాక్టర్ నరసింహారావు సగరి, డాక్టర్ కిష్టమ్మ, డాక్టర్ నాగజ్యోతి, డాక్టర్ శ్రీలత, డాక్టర్ తిరుపతి, డాక్టర్ కిరీటి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్

గట్టు : ప్రభుత్వ ఆస్పత్రి వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ కోరారు. బుధవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాచర్ల ప్రకాష్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్, వైద్య సిబ్బంది సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. గట్టు మండలంలోని నిరుపేదలు అనారోగ్యాలకు గురై ఆసుపత్రికి వస్తే వైద్యసిబ్బంది సమయానికి లేకపోవడం చాలా దారుణం అన్నారు. సమయానికి డాక్టర్ లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చే రోగులు ఆర్ఎంపీ డాక్టర్ల వద్దకు వెళ్లి డబ్బులు వెచ్చిస్తూ నష్టపోతున్నారని వాపోయారు. సమయానికి వైద్య సిబ్బంది రాకపోవడం ప్రజలలో ప్రభుత్వ వైద్యం మీద నమ్మకం పోయి ందని, వైద్య సిబ్బంది సమయానికి ఆసుపత్రి చేరుకొని ఓపీలు పెంచాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకం కల్పించాలని అన్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి ప్రభుత్వ వైద్య సేవలను మెరుగుపర్చాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బల్గేర సునంద, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గట్టు మండల కన్వీనర్ బల్గేర మోజేష్ పాల్గొన్నారు.



మొక్కలు నాటి సంరక్షించాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పర్యావరణ పరిరక్షణకు పెద్దఎత్తున మొక్కలు నాటి సంరక్షించాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. బుధవారం గద్వాలలోని కొత్త హౌసింగ్ బోర్డ్ కాలనీలోని పార్క్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మం లో కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవంగా జరుపుకుం టున్నా మన్నారు. జిల్లాలో అటవీ శాతం చాలా తక్కువగా ఉందని, ఇలాంటి పరిస్థితుల్లో ఎక్కువ మొక్కలను నాటి, సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రకృతిని ప్రేమిస్తూ పర్యావరణాన్ని రక్షించడం వలన ప్రకృతి మన భవిష్యత్ తరాలకు మేలు చేస్తుందన్నారు. ప్రతి ఇంటి ముందు మొక్కలను నాటడంతో వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటు ందని, చెట్లను కాపాడుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించాలని, పాలిథిన్ వ్యర్థాలు భూమిలో కలవకుండా జాగ్రత్త పడితే భావి తరాలకు మేలు చేసినట్లు అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, ఇంజినీర్లు నితీష్ రెడ్డి, ప్రహర్షి, కృష్ణ, మెప్మా సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీవో

గట్టు : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బుధవారం గట్టు మండలం ఎల్లం దొడ్డి చెరువు కట్టకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో చెన్నయ్య, నీతి అయోగ్ కోఆర్డినేటర్ అబ్దుల్ ఫజల్‌లు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గట్టు మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్ర మం చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ స్వామి , టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ - ఉండవల్లి

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అధికారులు హరితహారం అమూల్య ప్లాంటేషన్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఉండవల్లి మండల కేంద్రంలో మొక్కలు నాటారు. గ్రామస్తులకు, కూలీలకు పర్యావరణ సమతుల్యత ,ఆవశ్యకత వివరించారు. వాతావరణ పరిరక్షణ కోసం మంచి ఆరోగ్యం మంచినీరు వాతావరణం కాలుష్యం లేకుండా తదితర వంటి చర్యల కోసం ప్రభుత్వం పచ్చదనానికి ప్రాముఖ్యత కల్పించిందని మండల అభివృద్ధి అధికారి జబ్బార్ పేర్కొన్నారు.

మానవపాడులో..

ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి అంజిరెడ్డి పర్యావరణ పరిరక్షణ కోసం మండలంలోని పెద్ద అందాల పాడు గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. హరితహారంలో భాగంగా ప్రభుత్వం. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో మొక్కలు నాటేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో విజయ శంకర్,ఉపాధి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు కూలీలు పాల్గొన్నారు.



గట్టులో..



ఉండవల్లిలో..



జోగులాంబ గద్వాలలో..

పర్యావరణాన్ని పరిరక్షించాలి

- తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ జీ. నర్సిములు

గట్టు : పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ జీ. నర్సిములు అన్నారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ జిల్లా కోఆర్డినేటర్ జీ . నర్సింహులు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీలు,పురుషులు, కూలీలతో పెద్ద ఎత్తున బస్టాండ్ నుంచి ఎస్సీ కాలనీ వరకు మొక్కలు పట్టుకొని పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మొక్కలు నరకరాదని.. చెట్లు పెంచాలని, చెరువులను ,కుంటలను ధ్వంసం చేయరాదని, పచ్చని చెట్లతో కూడిన గుట్టలను జేసీబీతో తొలగిం చరాదని, మొక్కలు పెంచడంతో కాలుష్య నివారణ అరికట్టవచ్చనే నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సంవ త్సరంలో ఎప్పుడు లేనంతగా ఎండలు విపరీతంగా ఉష్ణోగ్రత పెరగడంతో కూలీలు, రైతులు చిన్నారులు ఇంటి నుండి బయటకు తిరగలేనంత పరిస్థితి ఏర్పడిందన్నారు.గ్రామీణ ప్రాంతాలలో వడగాలులు, ఒకవైపు వడగండ్ల వర్షం, ఉరుములు, మెరుపులకు వడదెబ్బకు కూలీలు, రైతులు కోలుకోలేనంత ప్రమాదంలో పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పశువులు, ప్రజలు, పక్షులు ,జంతువులతో పాటు సమస్త జీవరాసులు అల్లాడిపోతున్నాయని వాపోయారు. అకాల వర్షం కారణంగా చేతికొచ్చిన పంటలు నేలకొరిగి పోవడం, ఈ దురు గాలులకు చేతి కొచ్చిన పండ్ల తోటలు మొక్కలు నేలకొరగి పోవడం, పండ్ల రాలిపోవడంతో రైతులు నష్టపో యారని అన్నారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగిం చడంతో ఫ్యాక్టరీల్లో నుంచి వచ్చే కార్బన్ డయాక్సైడ్‌తో ఈ పరిణామాలు సంభవి స్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచడంతో ఫ్యాక్టరీల నుంచి వెలువడే కాలుష్యంను మొక్కలు పీల్చుకొని స్వచ్ఛమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని అన్నారు. పర్యావరణానికి ఉపయోగపడే పనులు ఉపాధి హామీ పథకంలో చేపట్టాలని, ఇంటింటికి ఇంకుడుగుంతలు నిర్మించుకోవాలని, వర్షపు నీటిని వృధా చేయకుండా చెరువులు, కుంట లలో కీ పోవడానికి కాలువలు తీయాలన్నారు. వర్షంతో సారవంతమైన మట్టి కొట్టుకపోకుండగా నీటి అడ్డుకట్టలు నిర్మించాలన్నారు. గుట్టల పైన హరితహారం కింద అధిక సంఖ్యలో పండ్ల మొక్క లను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కూలీలు, రైతులు ,గ్రామ పెద్దలు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ పేట జిల్లా జడ్జీ ఎం.డీ. అబ్దుల్ రఫీ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. కోర్టు కాంప్లెక్స్ నుండి అంబేద్కర్ చౌరస్తా, సత్యనారాయణ చౌరస్తా మీదుగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సీనియర్ సివిల్ జడ్జీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జీ, డిపార్ట్మెంట్ అధికారులు, అధ్యక్ష కార్యవర్గ సభ్యులు లీగల్ డిఫెన్స్ సిస్టం న్యాయవాదులు మరియు సీనియర్ న్యాయవాదులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి జడ్జీ మాట్లాడుతూ భవిష్యత్తులో మనం చెట్లను పెంచితేనే వాతావరణం పరిపుష్టంగా ఉండి మన జీవన ఆయు ప్రమాణాలు పెరుగుతాయని, ప్రతి ఒక్కరూ ఒక్కో చెట్టును దత్తత తీసుకొని పెంచి పోషించి వాతావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం కోర్టు ఆవరణలో పూలు, పండ్ల మొక్కలను నాటారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ప్రిన్సిపల్ శ్రీనివాసులు, శ్రేణి న్యాయమూర్తులు యూమర్ జకియా ఉమర్ సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు దామోదర్ గౌడ్, కేంద్ర ప్రభుత్వ మాజీ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్, సీనియర్ న్యాయవాది అబ్దుస్ సలీం, ఎస్. నారాయణ, బార్ ప్రధాన కార్యదర్శి నారాయణ, ఎం. చెన్నారెడ్డి, ఉపాధ్యక్షులు నందు నామాజీ, సీనియర్ న్యాయవాది కోటకొండ సీతారామారావు, కురుమన్న, పి. నర్సింలు యాదవ్, లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం స్టాఫ్, ప్రాసిక్యూషన్ న్యాయవాదులు బాలప్ప, శ్రీధర్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.



ప్రకృతి సంరక్షణతోనే .. జీవరాసుల మనుగడ

నవ తెలంగాణ - క్రిష్ణా

ప్రకృతి సంరక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం ఖాన్ దొడ్డి ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరికీ బాధ్యత అని ప్రకృతి రక్షణతోనే జీవరాసుల మనుగడ సాధ్యమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ కృషి చేయాలన్నారు. ప్రకృతి వనరులు సంరక్షణకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తే ఎంతో మనుగడ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవేంద్ర, నల్లే శివరాజ్, మధ్యాహ్న భోజన కార్మికులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



రజక సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని ధోబి వాడ రజక సంఘం లో బుధవారం రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ రూపొందించిన 2024 క్యాలెండర్ ను రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ఆధ్వర్యంలో కడెంపల్లి వెంకట్రాములు అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ అంజయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో పది లక్షలకు పైబడి రజక వృత్తిదారులు ఉన్నారని రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడి ఉన్నారని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. రజకులను ప్రభుత్వం కేవలం ఓటు బ్యాంకుగా చూస్తున్నారని వారికి రాజకీయంగా అవకాశాలు కల్పించడం లేదని అన్నారు. ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రులలో గురుకుల కులవృత్తి పనిని రజక రుతితరులకు ఇచ్చే విధంగా ప్రభుత్వం జీవో రూపొందించాలని అన్నారు. ప్రతి ఒక్క రజక వృత్తిదారులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి వారిని ఆదుకోవాలని కోరారు. జిల్లా చేతి వృత్తిదారుల కన్వీనర్ ఉడుమల గిద్ద గోపాల్ మాట్లాడుతూ రజకులను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లే వెనుకబడి ఉన్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. రజకులకు మండల కేంద్రాలలో కమ్యూనిటీ హాల్, నూతన దోబీ ఘాట్లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రజకులు పాల్గొన్నారు.



రాజీమార్గంలో.. కేసుల పరిష్కారం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కుశ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కక్షిదారులు ఏళ్ల తరబడి తమ కేసులతో కోర్టులు చుట్టు తిరగకుండా రాజీమార్గంలో సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి అవకాశం ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. కుశ తెలిపారు. బుధవారం గద్వాలలోని న్యాయస్థానంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 8న జిల్లాలోని గద్వాల, అలంపూర్ న్యాయస్థానాల్లో హైకోర్టు ఆదేశాల మేరకు రెండవ జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భార్య భర్తల, భూ తగాదాలు, గృహహింస, డ్రంక్ అండ్ డ్రైవ్, చెక్ బౌన్స్, ఇన్సూరెన్స్, తది తర రాజీ పడదగ్గ కేసులు అన్నింటిని లోక్ అదాలత్ లో పరిష్కరిం చుకోవచ్చని అన్నారు. జిల్లాలో ఇలాంటి 1504 కేసులను గుర్తించి హైకోర్టు దృష్టికి తీసు కెళ్లినట్లు చెప్పారు. 2000 పైగా కేసులు వచ్చినా పరిష్కరిం చేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. గత అదాలత్ లో జిల్లాలో 3060 కేసులు పరిష్క రించినట్లు వివరించారు. కక్షిదారులు సమయం, కోర్టు ఫీజులు ఆదా చేసుకో వడానికి లోక్అదాలత్ దోహదపడుతుందన్నారు. మర్యాద పూర్వకంగా, సామరస్యంగా కేసులను రాజీ చేసుకునే అవకాశం ఉన్నందున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నీట్‌లో విద్యార్థి ప్రతిభ



- అభినందించిన మండల ప్రజలు

గట్టు : మండల కేంద్రానికి చెందిన జీ. శ్రీనివాస్ కుమార్తె గట్టు సాయిస్ఫూర్తి చదువుల్లో మరోసారి ప్రతిభను కనబరచింది. మంగళవారం వెలువడిన నీట్ - 2024 ఫలితాల్లో 519/ 720 మార్కులు సాధించింది.1,81,837 ఆల్ ఇండియా ర్యాంకును, 86,252 క్యాటగిరీ ర్యాంకును సాధించి ఎంబీబీఎస్ సీటు సాధించబోతున్న సాయిస్ఫూర్తిని గట్టు మండల ప్రజలు అభినందించారు. భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలు అందిస్తారని ఆశిస్తూ మరొకసారి గట్టు సాయిస్ఫూర్తిని అభినందించారు.

ట్రాఫిక్ సిగ్నల్‌తో పరేషాన్



నవ తెలగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పట్టణ నడిబొడ్డులో మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ సరిగ్గా పనిచేయటం లేదు. కేవలం రెడ్ లైట్ మాత్రమే పడుతూ గ్రీన్ లైట్ పడక పోవడంతో అయో మయానికి గురవుతు న్నామని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు సిగ్నల్ లైట్లను సరిచేయాలని వాహనదారులు కోరుతున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు అవార్డు



నవతెలంగాణ నారాయణపేట

నారాయణపేట మున్సిపల్ కమిషనర్ సునీత గ్రీన్ ఛాంపియన్ అవార్డును బుధవారం హైదరాబాదులో అందుకున్నారు. హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారుల చేతుల మీదుగా పేట మున్సిపల్ కమిషనర్ సునీత అవార్డును అందుకున్నారు. పట్టణంలో పొడి వనరుల సేకరణ తదితర పనులలో మున్సిపల్ సిబ్బంది కృషి ఫలితంగా సత్ఫలితాలు సాధించడం వలన అవార్డు ఇచ్చినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ మహేష్ పాల్గొన్నారు.

గొంగళ్ల రంజిత్ కుమార్‌కు సన్మానం

నవతెలంగాణ - ధరూర్

పార్లమెంటు ఎన్నికల్లో ధరూర్ మండలంలోనీ మార్లబీడు లో బీజేపీకి 855 ఓట్లు రాగా బీజేపీకి 397 మెజారిటీ వచ్చిన సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు ఆంజనేయులు, వాసప్ప, నరసింహులు జిల్లా కార్యాలయంలో గొంగళ్ల రంజిత్ కుమార్ ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ వారికి అభినందనలు తెలియజేశారు.